పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

# వాలంటీర్‌గా మారిన చంద్రబాబు

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చంద్రబాబు
-రాష్ట్రంలో పింఛన్ల పండగ
-చల్లా శ్రీనివాసరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 2**

దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని పనిని ముఖ్యమంత్రి చంద్రబాబు వాలంటీర్ గా మారి స్వయంగా అందజేయడం చంద్రబాబు సమర్థతకు నిదర్శనమని ప్రకాశం జిల్లా డెయిరీ మాజీ చైర్మన్, కందుకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు చల్లా తరువాయి 4లో..

## వేతన బకాయిలు చెల్లించనందుకు నిరసనగా

# పారిశుద్ధ కార్మికులు నిరాహార దీక్ష

*30 మాసాలుగా నిలిచిపోయిన పారిశుద్ధ కార్మికుల వేతనాలు.*
*అనేక పర్యాలు మొరపెట్టుకున్న కరుణించని సర్పంచులు, పంచాయతీ అధికారులు.*
*సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరాహార దీక్షలు కొనసాగిస్తామని పారిశుధ్య కార్మికులు వెల్లడి.*



**కొమరోలు పెన్ పవర్ జూలై 2**

తమకు గత 30 నెలలు అందవలసిన వేతనాలు అందనందుకు నిరసనగా కొమరోలు లోని పారిశుద్ధ కార్మికులు మంగళవారం కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రధాన దారిలో కూర్చుని నిరాహార దీక్ష చేపట్టారు. కొమరోలు మండలంలో గ్రామపంచాయతీలో పరిధిలో స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేస్తున్నారు వారితోపాటు కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు పదిమంది పారిశుధ్య కార్మికులు కాంటాక్ట్ బేసిక్ పై విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటలకే లేచి వీధులలో తిరుగుతూ చెత్తాచెదారన్ని సేకరించడం, గ్రామ సచివాలయాల ప్రాంగణాలను, రోడ్లను శుభ్రం చేయడం, మురుగు కాలువలలో రోడ్ల అంచులలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం , సేకరించిన చెత్తను తడి చెత్త పొడిచెత్తగా విభజించటం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే తమకు గత 30 నెలలుగా వేతనాలు నిలిపివేశారని దీనితో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పండగ రోజులలో కూడా వేతనాలు అందించకపోవడంతో తామ పండుగలకు కూడా చేసుకోలేక ఇంటిల్లిపాది పస్తులు ఉండవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని వారు విచారం వ్యక్తం చేశారు. తమకు అందవలసిన చిగువేతనాలను అందించే ఆదుకోవాలని అనేక పర్యాయాలు గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం కలవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమతో ప్రతినిత్యం పనులు చేయించుకుంటున్నారని అయితే వేతనాల చెల్లింపుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమకు అందవలసిన వేతనాల చెల్లింపుకు ఎలాంటి చర్యలు తీసుకుపోవటతీసుకుపోవటాన్ని నిరసిస్తూ పారిశుద్ధ కార్మికులు మంగళవారం కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణ ప్రధాన గేటు వద్ద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అయితే మంగళవారం సాయంత్రం వరకు కూడా సంబంధిత ప్రజాప్రతినిధులు కానీ అధికారులు గానీ ఎలాంటి హామీలు తరువాయి 4లో..

## సైబర్ స్టాకింగ్ నేరాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా వుండాలి

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను పంపి బెదిరింపులకు గురిచేయడమే సైబర్‌స్టాకింగ్
ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దు.
జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 2**

సోషల్ మీడియా వేదికల ద్వారా ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రజలకు సూచించారు. సైబర్ స్టాకింగ్ నేరాల గురించి, వాటికి గురికాకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జులై 2న మంగళవారం ఎస్పీ ప్రజలకు తెలియజేసినారు. ఎస్పీ మాట్లాడుతూ సైబర్‌స్టాకింగ్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా వుండాలనారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక వ్యక్తిని (లేదా) వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సోషల్ మీడియాల ద్వారా పంపడం, పంపిస్తామని బెదిరించడం తరువాయి 4లో..





## స్కూల్ బస్సు ప్రమాద

# ఘటన కలచివేసింది

- శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి పెన్ పవర్ జులై 2**

కావలి పట్టణంలో మంగళవారం ఉదయం స్థానిక ముసునూరులో ఉన్న ఆర్.ఎస్. ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు టోల్గేట్ దాటి స్కూల్ లోకి ప్రవేశిస్తున్న సమయంలో లారీ ఢీకొనడంతో బస్సు ప్రమాద కు గురైందని విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు హుటా హుటిన చిన్నారుల ఆనంద్ వైద్యశాలలో చికిత్స తరువాయి 4లో..

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి -దాత తోకల వెంకటేశ్వర్లు



**కందుకూరు పెన్ పవర్, జూలై2**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని దాత, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జనార్ధన కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు పదివేల రూపాయలు విలువైన నోట్ బుక్స్, పెన్స్, ప్యాడ్స్, రేయాన్స్, స్కేల్స్, పలకలు, పెన్సిల్స్ మొదలైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుతోనే బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చునని తల్లిదండ్రులకు సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు సైతం తరువాయి 4లో..



## దేశంలో పేదరికం లేకుండా చేయటమే

# తమ ప్రభుత్వ లక్ష్యం

బాపట్ల ఎం.పి.కృష్ణ ప్రసాద్



**చీరాల, జూలై 02,పెన్ పవర్**

2029 నాటికి దేశంలో పేదరికం లేకుండా, చేయటమే తమ ఎన్ డి ఎ ప్రభుత్వ లక్ష్యమని, బాప ట్ల ఎం.పి. కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. పార్లమెంట్ లో బాపట్ల ఎం.పి.తెన్నేటి కృష్ణ ప్రసాద్ ప్ర సంగం అందరినీ ఆకట్టుకుంది. ముందుగా రాష్ట్రపతి కి ధన్య వాదాలు, తెలిపే తీర్మానం లో ఎంపి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నా రు. రాజ్యాంగ సభ ద్వారా, అంబేద్కర్ లీడర్ షిప్‌లో రాజ్యాంగాన్ని రూపొందించుకొని, తద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తితో, ముందుకెళ్తున్నామ ని తెలిపారు. ఎన్.డి.ఏ తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# వాలంటీర్‌గా మారిన చంద్రబాబు

శ్రీనివాసరావు ప్రశంసించారు. మండలంలోని ఓగూరు గ్రామం ఆది ఆంధ్ర కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగా ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి 7,000 వేల రూపాయలు పెన్షన్ , డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా ప్రతి ఏడాది పెంచుకుంటూ పోయే పరిస్థితి లేదని ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ఒకేసారి పెంచి తన మాట నిలబెట్టుకున్నారని అవ్వ తాతలు చంద్రబాబును మర్చిపోరని ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా మారి వృద్ధులకు ఆసరాగా నిలబడ్డారని సంక్షేమ పథకాలకు ఆధ్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆ పథకాలకు మరింత జోడించి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించిన నేత చంద్రబాబు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వేతన బకాయిలు చెల్లించనందుకు నిరసనగా

# పారిశుద్ధ కార్మికులు నిరాహార దీక్ష

ఇవ్వలేదని అందువల్ల తమ న్యాయమైన సమస్యను పరిష్కరించేంత వరకు నిరాహార దీక్షలు కొనసాగిస్తామని పారిశుద్ధ కార్మికులు తెలిపారు .పారిశుద్ధ కార్మికులు చేస్తున్న నిరాహార దీక్ష పై కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కావడి సురేష్ కుమార్ ను వివరణ కోరగా పారిశుద్ధ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించవలసి ఉన్నదని అయితే నిధుల కొరత కారణంగా జాప్యం జరుగుతుందని త్వరలో వారికి వేతనాలు చెల్లించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ని సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# స్కూల్ బస్సు ప్రమాద ఘటన కలచివేసింది

తీసుకుంటున్న వారిని శాసనసభ్యులు పరామర్శించి, మాట్లాడుతూ, చిన్నారులు వెళ్లే స్కూల్ బస్సు ప్రమాదానికి గురై చిన్నారులు గాయపడి, క్లీనర్ మృతి చెందిన సంఘటన మనసును కలచివేసిందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. జాతీయ రహదారి పై ఆర్.ఎస్.ఆర్ స్కూల్ బస్సును టోల్ గేట్ సమీపంలో లారీ ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడి వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఆయన పరామర్శించారు. ప్రమాద సంఘటనను చిన్నారులు ఎమ్మెల్యేకు వివరించారు. గాయలపాలైన చిన్నారులను ఎమ్మెల్యే ఓదార్చారు. డాక్టర్లను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ప్రమాదంలో



మరణించిన బస్సు క్లినర్ దేవరాల చిన కొండయ్య మృతదేహాన్ని ఏరియా వైద్యశాల వద్ద పరిశీలించారు. ఆ కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి అధికారుల అలసత్వం, స్కూల్ యాజమాన్యం అనాలోచిత చర్యల వలన ప్రమాదం జరిగిందన్నారు. స్కూల్ యాజమాన్యం జాతీయ రహదారి పై డివైడర్ ను పగులగొట్టి దారిని ఏర్పాటు చేసుకోవడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. స్కూల్ గుత్తాదిపత్యంలో భాగంగా ఈ ప్రమాదం సంబవించినది అన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న దారులను జాతీయ రహదారి అధికారులు మూసివేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. స్కూల్ యాజమాన్యం ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వీ. కే. శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ , తహసీల్దార్ నాగేష్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ స్టాకింగ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

వంటివి సైబర్‌స్టాకింగ్ నేరాల క్రిందికి వస్తాయన్నారు. సైబర్ స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చాలామంది మహిళలు వారి కీర్తి ప్రతిష్టలను, పరువును పోగొట్టుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళ్లు తెలుసుకుంటున్నారన్నారు. జీపీఎస్, (లేదా) కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్ ను ట్రాక్ చేస్తున్నారన్నారు. సైబర్ స్టాకింగ్ గురికాకుండా సురక్షితంగా ఉండటానికి కొన్ని సూచనలు పాటించాలన్నారు. ఏదైనా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు ప్రైవసీ సెట్టింగ్‌ను సెట్ చేసుకోవడం మంచిదని సూచించారు. స్నేహితుల అభ్యర్థనను అంగీకరించే ముందు సోషల్ మీడియాలో ఆ వ్యక్తి యొక్క ప్రామాణికతను తనిఖీ చెయ్యడం మంచిదని తెలిపారు. అవసరం అయినప్పుడే మాత్రమే మొబైల్ లోని జీపీఎస్ వినియోగించాలని, మిగిలిన సందర్భాలలో ఎల్లప్పుడూ జీపీఎస్ ను ఆపివేయడం వల్ల స్టాకర్ మీ లొకేషన్ ను కనుగొనలేరన్నారు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫోటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు/వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం / ఫోటోలు / వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. మీ కార్యకలాపాలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేస్తున్నప్పుడు మీ లొకేషన్ ని ఎవరికి షేర్ చెయ్యవద్దన్నారు. ఎవరైన సైబర్ స్టాకింగ్ నేరాలకు పాల్పడుతున్నా, పాల్పడతారని అనుమానం వచ్చిన ఆలస్యం చెయ్యకుండా వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నారా







లోకేష్ విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని అన్నారు. విద్యార్థులకు అన్నివేళల అవసరమైనప్పుడు అండగా ఉంటామని అన్నారు. విద్యార్థులకు చదువుకోవడానికి పేదరికం అడ్డం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆడబిడ్డ నిధి కింద సంవత్సరానికి ఒక ఇంటిలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి 15 వేల రూపాయలు చొప్పున అందజేస్తారని అన్నారు. కావున తల్లిదండ్రులు పిల్లలందరినీ చక్కగా చదివించుకోవాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కందుకూరు నియోజకవర్గం లో విద్యా వ్యవస్థకు ఏ అవసరమొచ్చినా ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిష్కరిస్తారని విద్యావ్యవస్థ పై ఎమ్మెల్యేకు అమితమైన గౌరవం ఉందని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ పిల్లలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. దాత వెంకటేశ్వర్లను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సత్కరించారు. ఈకార్యక్రమంలో రామలక్ష్మమ్మ, శాంత కుమారి, పద్మజ, రాధిక, ప్రతిభ,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పేదరికం లేకుండా చేయటమే

# తమ ప్రభుత్వ లక్ష్యం

కూటమిలో, చంద్రబాబు నాయుడు దార్శినికత లో, బాపట్ల పార్ల మెంట్ సభ్యునిగా బాపట్ల ప్రజల తరుపున, తనవాణి ని తెలి యజేయడం, గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని తెలియజేశా రు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షో భాలైన రష్యా - ఉక్రెయిన్ యు ద్ధం, కోవిడ్ నష్టం, అమెరికా ఫెడరల్ రిజర్వు రేట్ల పెంపు లాంటి వాటిని తట్టుకొని, మన దేశ ఆర్థిక వ్యవస్థ నిలబడిందని కొనియాడారు.దేశంలో మారు మూల కుగ్రామానికి సైతం అం దేలా, ఎన్నో గొప్ప పథకాలు, కార్యక్రమాలు రూపొందించి, అమలుపరిచిన విధానం తెల్పు తూ, 2029 నాటికి భారత ఆర్థిక వ్యవస్థను, ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో నిలిపేందుకు, ధృడమైన వ్యూ హాత్మక ప్రణాళిక ను అమలు పరుస్తామన్నారు.అలాగే 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కు, కట్టుబడి ఉన్నామన్నారు. అందులో భాగంగా గత 8 ఏళ్లలో, సుమారు 24.2 కోట్ల మంది, పేదరికం నుండి విముక్తి పొందారని, అలాగే గ్రామీణ ప్రాంతంలో 77 శాతం ప్రజలకు, కుళాయి ద్వారా నీటిని అందిం చామని తెలిపారు. వసుదైక కుటుంబ స్ఫూర్తి తో, 2029 నాటికి, దేశంలో పేదరికం లే కుండా చేస్తామన్న ఆశా భావా న్ని వ్యక్తం చేశారు. అలాగే జాతీయ నైపుణ్య అభివృద్ధి మిషన్ ద్వారా, గత 8 ఏళ్ల లో సుమారు 1.4 కోట్ల మంది నై పుణ్యతను పొందారని, తద్వా రా మానవ మూలధనాన్ని, సమర్థవంతంగా ఉపయోగించు కొనుటకు, వీలు కలుగుతుం దని తెలిపారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో చంద్రబాబు నాయు డు దార్శనికతతో, స్కిల్ సెన్సె స్-2024ను ప్రారంభించి, యు వత, మహిళలలో నవకల్పన లు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, ఫిన్ టెక్, డీప్ డేటా ఎనలిటిక్స్ వంటి అనేక అంశాలలో, విప్లవాత్మక మార్పుకు ప్రణాళికలు రచిస్తు న్నట్లు తెలిపారు.తన ప్రసంగం లో దివంగత ప్రధాని వాజ్ పే య్ పద్యం చదివి వినిపించగా, సహచర సభ్యులు గట్టిగా బల్లలు చరిచి,ఎం.పి. కృష్ణ ప్రసాద్ ప్రసంగానికి అభినం దనలు తెలిపారు.

# ఒంగోలు గాంధీ పార్కును ఆధునికరించాలి..

## ప్రహరీ గోడ స్థానంలో ఐరన్ గ్రిల్స్ తో నిర్మాణం చేపట్టాలి



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,2**

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ యోగ మిత్ర మండలి వాకర్స్ మిత్రుల ఆధ్వర్యంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంత్ రావును కలిసి గాంధీ పార్కు ఆధునికరించాలని కోరుతూ అర్జీ ఇవ్వడం జరిగింది.వివరాల్లోకి వెళితే ఒంగోలు నగరంలో ప్రజలు ఒక మంచి అహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు పెద్దలకు మంచి పర్యాటక కేంద్రంగా గాంధీ పార్క్ ఏర్పడింది.ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు నడక-యోగ చేయుటకు మంచి అనుకూలమైన వాతావరణంగా ఉన్నది.పిల్లల పార్కు ఆటలకు అనుకూలంగా పచ్చదనం పరిశుభ్రత కలిగిన ఈ పార్కును మరమ్మత్తులు చేసి ఆధునికరించాలని కోరారు.గాంధీ పార్కు చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ బాగా పాతదైనది వర్షాలకు అక్కడక్కడ దెబ్బతిని కొన్నిచోట్ల గోడ పడిపోయి ప్రజలకు బాగా ఇబ్బందిగా ఉన్నది దాని స్థానములో ప్రహరీ ఐరన్ గ్రిల్స్ తో నిర్మాణం ఏర్పాటు చేస్తే ఒంగోలు నగరానికి నడిబొడ్డులో ఉన్న పార్కు కొత్త అందాలతో రూపాంతరం చెందుతుందని తెలిపారు.పార్కుకు ప్రవేశ ద్వారం ఒకటే ఉండటం వలన ఆ రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. కొత్త ప్రవేశ ద్వారం వేరొక చోట ఏర్పాటు చేయాలి.తద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చును. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు యోగ మిత్ర మండలి నాయకురాలు కోసూరి శ్రీదేవి, తాడిపత్తి దివ్య తదితరులు పాల్గొని కమిషనర్ ను మెమొరాండం ఇవ్వడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్కు సందర్శించి పార్కు చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జులై నెల యాంటి డెంగ్యూ మాసోత్సవం

## డెంగ్యూ ర్యాలీ నిర్వహణ -డయేరియాపై ఇంటింటి ప్రచారం చేయాలి

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 02:**





యాంటి డెంగ్యూ మాసోత్సవం గా జులై నెలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగినదని, కనుక ప్రతి గ్రామంలో జ్వరాలు వ్యాప్తిని గురించి సర్వే చేయాలని, పంచాయతీ సిబ్బందితో కలసి గ్రామాల్లో శానిటేషన్ చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ మారుతీరావు సూచించారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పి.మారుతీరావు మాట్లాడుతూ జులై నెలలో 1 వ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు (స్టాప్ డయేరియా) నీళ్ల విరేచనాల వ్యాధిని గూర్చి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ఈ వ్యాధి కి ఎక్కువ గురి అయ్యే అవకాశాలు ఉంటాయి కనుక తల్లులకు, మరియు గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి ఈ వ్యాధి గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచుకోవాలని, ఆశా కార్యకర్తలు మొత్తం గ్రామాల్లో ఈ విషయం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం సిబ్బంది డెంగ్యూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కరరావు, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎం.ఎల్.హెచ్.పీ లు , సూపర్వైజర్లు, పీ.హెచ్.సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ ముత్తు ముల రామకృష్ణ రెడ్డికి ఘన నివాళి

## ప్రకాశము జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.శివా రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**



సైనిక విన్యాసాల్లో ఆకస్మిక మరణం చెందిన ఆర్మీ జావాన్ రాచర్ల మండలం కాలువపల్లి కి చెందిన ముత్తు ముళ్ల రామకృష్ణా రెడ్డి భౌతిక కాయాన్ని జిల్లా బిజెపి అధ్యక్షులు శివారెడ్డి మంగళవారం సందర్శించి పుష్ప మాలవేసి నివాళులర్పించారు ఈసందర్భంగా శివారెడ్డి మాట్లాతూ దేశ సేవకు అంకితం అయిన రామకృష్ణా రెడ్డి ఆకస్మిక మరణం దురదృష్ట సంఘటన అని వారి కుటుంభం సమాజానికి స్ఫూర్తి అని నివాళులు తెలియచేసారు, ఈ కార్యక్రమము లో అసెంబ్లీ కన్వీనర్ శ్రీ బ్రహ్మేశ్వర ప్రసాద్,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,రాష్ట్ర కిసాన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిడత ల రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్య దర్శి బి రాజ శేఖర్,జిల్లా స్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు,,జిల్లా కిసాన్ మోర్చ మెంబర్ రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గ బ్రాహ్మణ సమన్వయ కమిటీ

**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

గిద్దలూరు శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానము నందు గిద్దలూరు నియోజకవర్గ బ్రాహ్మణ కార్యవర్గ సమన్వయ కమిటీ ఏర్పాటు కై ఆరు మండలాల బ్రాహ్మణులందరూ సమావేశమై నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ ఏర్పాటుకు బ్రాహ్మణులందరు ఆమోదించారు.

**గౌరవ అధ్యక్షులు:** అగ్రహారం రామకృష్ణ శర్మ ( గిద్దలూరు ).

**అధ్యక్షులు:** వెలమూరి విజయ నర్సింహ శర్మ (గిద్దలూరు) ఉపాధ్యక్షులు. శ్రీ నందిబొట్ల శివశంకర్ శర్మ ( పిటికాయగుళ్ళ అన్నవరం వెంకట రంగాచార్యులు (జె పి చెరువు)

**సంచాలకులు:** యద్దనపూడి ఉమామహేశ్వరరావు (గిద్దలూరు). ప్రధాన కార్యదర్శి: దుర్భాక సురేష్ కుమార్ (గిద్దలూరు) సంయుక్త కార్యదర్శులుగా తాటిచెర్ల సత్యనారాయణ (కె ఎస్. పల్లె ) నంద్యాల శశికుమార్ (కంభం) గౌరిపెద్ది శ్రీధర్ శర్మ (కొమరోలు) దామసాని పవన్ గారు ( పాపినేని పల్లె ) పాలపర్తి హరికృష్ణ (కంభం) ప్రతాపగిరి కౌండిన్య (గిద్దలూరు)

**కోశాధికారి :** పంచాగ్నుల శ్రీరామచంద్ర శర్మ ( రాచర్ల, అచ్చంపేట)

**కార్యవర్గ సభ్యులు :** ఎం నాగేశ్వరరావు (కొమరోలు) జి. హరిహర కుమార శర్మ (కొమరోలు) అవధానం పట్టాభిరామశర్మ (గిద్దలూరు) బి. ఉమామహేశ్వరరావు గారు (కె ఏస్ పల్లె) కురుమేటి రాజశేఖర్ శర్మ (యడవల్లి) ఓరుగంటి రామకృష్ణ శర్మ (కొమరోలు)దుర్భాక శేషఫణి శాస్త్రి (గిద్దలూరు) దుర్భాక ప్రవీణ్ కుమార్ (గిద్దలూరు) అగ్రహారం ఇంద్రనీల్ శర్మ ( గిద్దలూరు కె సుధాకర్ శర్మ (యడవల్లి ) వడ్డమాని సుబ్బారాయుడు (పి.వి. పురం)అన్నపర్తి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (బి.పేట) చింతలపల్లి క్రిష్ణమోహన్ పాపినేని పల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూలు యాజమాన్యం పై చర్యలు తీసుకోండి ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ శాఖ

**కావలి పెన్ పవర్ జూలై 2**




కావలిలో ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు మంగళవారం ఉదయం ప్రమాదానికి గురై బస్సులో పనిచేస్తున్న క్లీనరు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకి తీవ్ర గాయాలయ్యాయి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఎస్.ఎఫ్.ఐ కావలి పట్టణ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పి. నవీన్ వై .ఉదయ్ ఆరోపించారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను మంగళవారం వైద్యశాలకు వెళ్లి వారు అక్కడ విద్యార్థులు తల్లిదండ్రులు రోదిస్తున్నారు. ఇంటర్నెట్ స్కూల్ యాజమాన్యం యొక్క నిర్లక్ష్య వైఖరి వల్ల ఈరోజు ఎంతోమంది ప్రాణాలు బలి తీసుకుంటుందని వారు మాట్లాడారు. పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ నిత్యము పిల్లలు వెళుతుంటారని అదే ప్రకారం మంగళవారం కూడా స్కూల్ కి వెళ్తుండగా టోల్ ప్లాజా దాటిన తర్వాత కొద్ది దూరంలో స్కూలుకు హైవే నుండి స్కూలు ఎనిమిదో నెంబర్ బస్సు మలుపు తిరుగుతుండగా వేగంగా నెల్లూరు వైపు నుంచి వెళుతున్న లారీ బస్సు ని ఢీకొనడంతో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు. చనిపోయిన క్లీనర్ కు యాజమాన్యం 10 లక్షలు కుటుంబానికి చెల్లించాలని జరిగిన సంఘటనపై ఉన్నత అధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూలు యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మరలా పునరాగం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సెక్రెటరీ హర్ష తోపాటు కావలి పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# జూలై 7న మాదిగ ఆత్మ గౌరవ దినంగా పాటించాలి

**పొదిలి, వెన్ పవర్ జూలై 2**

ఈనెల 7వ తేదీన మాదిగ ఆత్మగౌరవ దినంగా పాటించుకుందామని ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ పిలుపునిచ్చారు ఎం ఆర్ పి ఎస్ ఆవర్భవించి 30 ఏళ్లు నిండుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలను సారం ఈనెల 7వ తేదీన మాదిగ కులస్తులు మాదిగ ఆత్మగౌరవ దినంగా పాటించాలని, ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో ఆత్మగౌరవ జండాలను ఎగురవేయాలని బాబురావు మాదిగ కోరారు మంగళవారం నాడు మర్రిపూడి మండలం లోని వేమవరం, కూచిపూడి గ్రామాల్లో ఎం.ఆర్.పి.ఎస్ గ్రామ కమిటీలను నియమించారు ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు ఎం బసవయ్య, నాయకులు యు దావీదు మాదిగ, సిద్దయ్య మాదిగ, గురిజాల పౌలు, మాదిగ, గురిజాల ఏసుదాసు మాదిగ,, బి ఆశీర్వాదం, ఎం ఆనంద్, నాగేష్, యు ఇజ్రాయిల్, యోహాను, కొండయ్య, ఆశీర్వాదం తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యకు అభినందనలు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 2**

నేడు శాసనమండలి సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన సి.రామచంద్రయ్యను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు,చీరాల శాసనసభ్యులు కొండయ్య, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు. మాజీ మంత్రి రామచంద్రయ్య లాంటి నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పనిచేసే అవకాశం రామచంద్రయ్యకు రావడం గొప్ప వరం లాంటిదని పేర్కొన్నారు.

## సిఐ రామ్ నాయక్‌ను ఘనంగా సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**పెన్ పవర్ పామూరు జులై 2**

ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా మంగళవారం పామూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పూలమాలలో శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా బంక యోబు సమస్యలను సిఐ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ దళితుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంకా యోబు, రాచూరి ప్రకాశం, బండారు బాబు, రాచూరి మనోజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవానుకు ఘనంగా నివాళులు అర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

రాచర్ల మండలం, కాల్వపల్లె గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సైనిక విన్యాసాల్లో భాగంగా తూర్పు లడఖ్ లోని ఎల్.ఎ.సి సమీపంలో నదిని దాటుతున్న సమయంలో యుద్ధట్యాంక్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన "జె.సి.ఓ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47)" మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం రామకృష్ణారెడ్డి పార్థివ దేహానికి స్వగ్రామమైన కాలువ పల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే అశోకరెడ్డి రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొదిలిలో డ్రైనేజ్ వ్యవస్థ ను చక్కదిద్దండి సారూ

**పొదిలి, పెన్ పవర్ జూలై 2**

పొదిలిలో డ్రైనేజ్ వ్యవస్థను చక్కదిద్దేందుకు మెరుగైన చర్యలు తీసుకోవాలని మార్కాపురం నియోజకవర్గ మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సంఘం అధ్యక్షులు గౌరీ పేరు కిషోర్ కుమార్, మహిళా విభాగపు నాయకురాలు ఎర్రంపల్లి కిరణ్మయి లు మంగళవారం నాడు పొదిలి మున్సిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖరరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు పొదిలి పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ ఏ మేరకు అధ్వానంగా ఉందో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కి వివరించారు పొదిలి పట్టణంలో కొద్దిపాటి వర్షం కురిసినప్పటికీ డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరు రోడ్ల మీదకు చేరి చెరువులను మరిపిస్తున్నాయని వారు చెప్పారు ఇందువల్ల పాదా చారులు, వాహనదారులు రోడ్లపై వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు అందుకు స్పందించిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పొదిలి పట్టణంలోని డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పొదిలి ప్రజలకు డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

### యుటిఎఫ్ కర్లపాలెం శాఖ





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 2**

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ శాఖ కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్లపాలెం యుటిఎఫ్ శాఖ సభ్యత క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈ కార్యక్రమా నికి కర్లపాలెం యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు బి.వి. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ శాఖ కర్లపాలెం ప్రధాన కార్యదర్శి వై.వి. నారా యణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్క రించుటలోనూ, సామాజిక స్పృహ కల్పించడంలో యు టిఎఫ్ ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ సం దర్భంగా వివిధ పాఠశాలను దర్శించి సభ్యత క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ ప్రతినిధులు ఈ. పోలీసు రావు, సిహెచ్ ప్రభాకర్, జే డేవిడ్, ఎం గణపతి రెడ్డి. జి శ్రీనివాసరావు, వి. రాఘవేంద్ర, బాబుజి రెడ్డి, పి ఉష కిరణ్, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సేవా సంస్థల ఆర్థిక సాయం





**పొదిలి, పెన్ పవర్ జూలై 2**

పొదిలి పట్టణంలోని ఒక పేద కుటుంబానికి సేవా సంస్థలు ఆర్థిక సాయం అందిం ఆదుకున్నాయి పట్టణంలోని నవాబ్ మిట్ట ప్రాంతంలో నివసిస్తున్న ఒక పేద కుటుంబానికి చెందిన షేక్ అర్షియా అనే యువతి అనారోగ్యంతో మంగళవారం నాడు మరణించింది ఈ విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, మరియు చిన్ననాటి స్నేహితుల బృందం సమస్తలకు చెందిన సభ్యులు మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అలాగే రెండు సేవా సంస్థలు కలిపి 11 వేల రూపాయల ఆర్థిక సాయం మృతురాలి కుటుంబానికి అందజేసి తమ దాన గుణాన్ని చాటుకున్నాయి ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కే ఎలమందారెడ్డి, డైరెక్టర్లు కాటూరి వెంకట నారాయణ బాబు, సామంతపూడి నాగేశ్వరరావు, బండి అశోక్, తానికొండ వెంకట్రావు, షేక్ రసూల్ మహమ్మద్, ఎస్ యాసీన్, డాక్టర్ నారాయణ, షేక్ రోటి ఎస్థాన్, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన విద్యను అందించాలి

### మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 2**

అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలతో కూడిన పౌష్టిక ఆహారం అందించనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాతూరులోని మూడు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి అక్కడి పరిసరాల పరిశుభ్రత, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఏరాష్ట్రంలో విద్యాభివృద్ధి అద్భుతంగా ఉంటుందో ఆరాష్ట్రం అభివృద్ధిలో ముందడుగులో ఉంటుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని అన్నారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ పిల్లల కొరకు తయారుచేసిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ టీచర్స్ పిల్లల హాజరు శాతాన్ని పెంచుతూ అంగన్వాడి కేంద్రాలను ఇంకా అభివృద్ధి అయ్యేవిధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి మురళి, టీచర్స్ రజిని , మల్లేశ్వరి, వెంకట రత్నం ఆయాలు వనజ, సిలార్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో మొదటి ప్రసంగం చేసిన బాపట్ల ఎం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 2**

1. ముందుగా రాష్ట్రపతి కి ధన్యవాదం తెలుపు తీర్మానం లో పాల్గొన్నారు. రాజ్యాంగ సభ ద్వారా అంబేద్కర్ లీడర్ షిప్ లో రాజ్యంగాన్ని రూపొందించుకొని, తద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకెళ్లుతున్నామని తెల్పినారు.

2. కూటమిలో, చంద్రబాబు నాయుడు దార్శినికత లో బాపట్ల పార్లమెంట్ సభ్యునిగా బాపట్ల ప్రజల తరుపున తనవాణి ని తెలియజేయడం గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని తెల్పినారు.

3. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలైన రష్యా - ఉక్రెయిన్ యుద్ధం, కోవిడ్ నష్టం, అమెరికా ఫెడరేల్ రిజర్వు రేట్ల పెంపు లాంటి వాటిని తట్టుకొని మన దేశ ఆర్థిక వ్యవస్థ నిలబడిందని కొనియాడారు.

4. దేశంలో మారుమూల కుగ్రామానికి సైతం అందేలా ఎన్నో గొప్ప పథకాలు, కార్యక్రమాలు రూపొందించి, అమలుపరిచిన విధానం తెల్పుతూ, 2029 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ ను ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో నిలిపేందుకు ధృడమైన వ్యూహాత్మక ప్రణాళిక ను అమలుపరుస్తామన్నారు.

5. అలాగే 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కు కట్టుబడి ఉన్నామని తెల్పినారు. అందులో భాగంగా గత 8 ఏళ్లలో సుమారు 24.2 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి పొందారని, అలాగే గ్రామీణ ప్రాంతంలో 77 శాతం ప్రజలకు కుళాయి ద్వారా నీటిని అందించామని తెలిపారు. వసుదైక కుటుంబ స్ఫూర్తి తో 2029 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేస్తామని తెలిపారు.

6. అలాగే జాతీయ నైపుణ్య అభివృద్ధి మిషన్ ద్వారా గత 8 ఏళ్ల లో సుమారు 1.4 కోట్ల మంది నైపుణ్యతను పొందారని, తద్వారా మానవ మూలధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కొనుటకు వీలుకల్గుతుందని తెలిపారు.

7. అలాగే ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు దార్శినికతతో స్కిల్ సెన్సెస్-2024 ను ప్రారంభించి యువత మరియు మహిళలో నవకల్పనలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, ఫిన్ టెక్, డీప్ డేటా ఎనలిటిక్స్ వంటి అనేక అంశాలలో విప్లవాత్మక మార్పుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.

8. తన ప్రసంగం లో దివంగత వాజపేయ్ పద్యం చదివి వినిపించగా, సహచర సభ్యులు గట్టిగా బల్లలు చరిచి వారి ప్రసంగానికి అభినందనలు తెలిపారు.

# భారత్ బంద్ విజయవంతం చేయాలి

-నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలి -నీట్ పరీక్షను మరలా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి

-మెడికల్ ఎంట్రన్స్ పరీక్షను రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలి - పి.మనోజ్ కుమార్



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 2**

నీట్,నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జూలై 4వ తేదీన దేశంలో ఎల్ కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చింది. భట్టిప్రోలులోని గాయత్రి అకాడమీ లో బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్ టి ఎ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఏటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎన్ టి ఎ. నో ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని చెప్పారు,కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని,నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యం అని అన్నారు. పరీక్షల నిర్వహణ పట్ల బాధ్యత రహస్యంగా ఉన్న నీట్,నెట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టి ఎ) రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాల ల మూసివేత ఆపాలని వారు డిమాండ్ చేస్తూ, జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించడానికి ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జూలై 4వ తేదీన లెఫ్ట్ మరియు ఇతర విద్యార్థి సంఘాలను,ప్రజా సంఘాలను కలుపుకొని ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ఎల్కేజీ టు పీజీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్య భట్టిప్రోలు మండలం లోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యార్థులు బంద్ కు సహకరించి జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మోహిద్దిన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ నియామకం

**కావలి పెన్ పవర్ జులై2**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఏకగ్రీవ రాష్ట్ర నాయకులు మంగళవారం జిల్లా కార్యాలయంలో ప్రకటించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా ద్వారం వేణుగోపాల్ రెడ్డి ,ఎడిటర్, సింహద్వారం ,మాసపత్రిక గౌరవ సలహాదారులు గా రామచంద్రమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులుగా మనపాటి చక్రవర్తి, ఎడిటర్ ,సౌత్9, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గర్రే వెంకటేశ్వర్లు, రిపోర్టర్, సూర్య దినపత్రిక,కావలి, కోశాధికారిగా మదన్, రిపోర్టర్, హ్యాన్స్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఎం. మురళీమోహన్, రిపోర్టర్, నెల్లూరు వార్తలు సంయుక్త కార్యదర్శి గా యాదాల కృష్ణ కిషోర్ లను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబు, ఉపాధ్యక్షుడు కి విష్ణువర్ధన్ గౌడ్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులు లో గా జిల్లా వ్యాప్తంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని 15 రోజుల కల్లా జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. మున్ముందు జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరియు జర్నలిస్టుల సంక్షేమం కోసం కమిటీ పని చేయాలని వారు సూచించారు.

## కాలువపల్లెలో విషాదఛాయలు సొంతూరులో జవానికి ఘన నివాళులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

రాచర్ల మండలం కాలువపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ముత్తుముల రామకృష్ణ రెడ్డి (47) సైనిక విన్యాసాలు చేస్తుండగా.మరణించిన విషయం తెలిసిందే. రామకృష్ణా రెడ్డి( 47) జవాన్ మృతదేహం సోమవారం రాత్రి ఆయన సొంత గ్రామానికి చేరుకుంది. మృతదేహం వద్ద ఆయన భార్య, కుమారులు బోరున విలపించారు. వారిని ఓదార్చటం ఎవరి తరం కాలేదు పార్థివ దేహాన్ని కడసారిగా చూసేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలి వచ్చారు దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి . ప్రతిఒక్కరు కన్నీరుమ్మ్యానికిరాయారు జవాన్ మృతదేహానికి గిద్దలూరు వైసీపీ ఇన్చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి నివాళులర్పించారు

## సీఐ రామ్ నాయక్ ను ఘనంగా సన్మానించిన కోటపాటి, యారవ

**పెన్ పవర్ పామూరు జూలై 2**

సార్వత్రిక ఎన్నికల్లో ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నందుకు కాగా ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతుల మీదగా పాముర సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగినది. పట్టణములోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, యారవ శ్రీనివాసులు సిఐ రామ్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం శాల్వా కప్పి బొకే అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు , పిడుగు శీను, బూత్ ఇంచార్జ్ చిన్న హజరత్, నాయబ్ రసూల్, వాయినేని రాఘవ, వెంకట రాజు ,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం







**కందుకూరు పెన్ పవర్, జూలై 2**

రాష్ట్రంలో కొత్తగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, రాజధాని అమరావతి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా, రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వెంకన్నను దర్శించుకోవడానికి, అమరావతి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. దాదాపు 30 మంది రైతులు చేపట్టిన పాదయాత్ర, మంగళవారం ఉలవపాడుకు చేరుకోగా రాజధాని ప్రాంతంలోని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపి రెండు కిలోమీటర్ల దూరం వారితో కలిసి నడిచారు. ఈ సందర్భంగా, ఉలవపాడు మండల టిడిపి ఆధ్వర్యంలో రాజధాని రైతులకు ఘనస్వాగతం పలికారు. ఉలవపాడులోని టిడిపి కార్యాలయంలో కొద్దిసేపు రైతులు సేదతీరారు. తర్వాత కే.రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద, స్థానికులు రైతులను కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, చెరుకూరి వంశీకృష్ణ, ఉలవపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు దాసరి వెంకటరావు, రాచగర్ల శివ కుమార్, షేక్ ఖాదర్ భాష, అమ్మనబ్రోలు శ్రీను, మద్దెల రామారావు, బొడ్డు బాలకృష్ణ, వెంకటరమణ, వెర్రి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి



**కావలి పెన్ పవర్ జూలై 2**

కావలి నియోజకవర్గం శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ని మర్యాదపూర్వకంగా నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కలెక్టర్ దృష్టికి కావలి నియోజకవర్గం సమస్యలను తీసుకువెళ్లి అభివృద్ధికి సహకరించవలసిందిగా కలెక్టర్ ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కోరారు. సానుకూలంగా కలెక్టర్ స్పందించినట్లు తెలిపారు.

## రామచంద్రయ్యకు అభినందన లు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**చీరాల, జూలై 03,పెన్ పవర్**

శాసనమండలి సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన సి.రామచంద్రయ్యను, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసన స భ్యులు ఏలూరి సాంబశివరా వు, చీరాల శాసనసభ్యులు యం.యం.కొండయ్యలతో వెళ్లి, ప్రత్యేకంగా కలిసి, అభినందన లు తెలియజేశారు. మాజీ మంత్రి రామచంద్రయ్య లాంటి నాయకుడు, ఎమ్మెల్సీ గా ఎన్ని క కాబోతున్నందుకు, చాలా సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబా బు నాయకత్వంలో, పనిచేసే అవకాశం రామచంద్రయ్యకు రావడం, గొప్ప వరం లాంటిదని పేర్కొన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్, బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలత





**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

గిద్దలూరు పట్టణానికి చెందిన సాయి చైతన్య డిగ్రీ కాలేజి నందు బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హేమలత కరాటేలో 29 వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ కర్నాటక రాష్ట్రంలో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్షిప్ 19 ఇయర్స్ విభాగంలో ఫైట్ స్పారింగ్ లో గోల్డ్ మెడల్' తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టు లో పాస్ అయి బ్లాక్ బెల్ట్ సాధించిన హేమలత కు సర్టిఫికెట్ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి. మంగళవారం ఘనంగా సత్కరించారు అనంతరం గిద్దలూరు విక్టరీ షోటోకాన్ కరాటే కోచ్ మాస్టర్ భూతరాజు శ్రీనివాసులును కూడా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కన్స్ట్రక్షన్ వారి 80 లక్షల రూపాయలు చోరీ

**కావలి పెన్ పవర్ జూలై 2**

కడప జిల్లా ,చాపాడు మండలం, ఓబుల్ రెడ్డి పేటకు చెందిన చింతకుంట చెన్నకేశవరెడ్డి తండ్రి 47 సం.లు అనువారు బి.జీ కన్స్ట్రక్షన్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ నందు స్టోర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నట్లు తేదీ 1 .7. 2024న చెన్నకేశవరెడ్డి మరియు అకౌంటెంట్ అయిన హరినాథ్ రెడ్డి కలిసి మంగళగిరిలోని కే.కే కంఫోర్ట్ ఓనర్ వద్ద 80 లక్షలు తీసుకుని తేదీ 01.07.24 న 14.40 నిమిషాలకు %జచజ% ట్రావెల్స్ బస్సులో విజయవాడ నుండి చెన్నైకి బయలుదేరినట్లు తేదీ 01.07.2024న సాయంత్రం 18:45 గంటలకు %శ్రీక% 16,కావలి గ్రాండ్ డాబా హోటల్ దగ్గర బస్సు ఆగినట్లు, ఆ సమయములో అకౌంటెంట్ అయిన హరినాథ్ రెడ్డి యూరిన్ కు పోయినట్లు, తరువాత ఫిర్యాదు అయిన చెన్నకేశవరెడ్డి యూరిన్ కు పోయి వచ్చి చూసేసరికి హరినాథ్ రెడ్డి సృహలో లేనట్లు అతని దగ్గర ఉన్న రెండు బ్యాగుల్లోని 80 లక్షలను ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించుకుని పోయినట్లు సదరు విషయం కంపెనీ వారికి చెప్పి చింతకుంట చెన్నకేశవరెడ్డి మంగళవారం కావలి రూరల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

## చెన్నైలో చికిత్స పొందుతున్న లబ్ధిదారునికి పింఛన్ అందజేసిన సెక్రటరీ జగన్

**ఇదే బాటలో మరికొందరు అధికారులు -99శాతం పింఛన్ల పంపిణీ: ఎంపీడీఓ**

**కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు**





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 02:**

చెన్నై విజయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి ఏకంగా సుమారు 280 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పింఛన్ అందజేసిన నాయుడుపాలెం పంచాయతీ సెక్రటరీ జగన్ ను, ఇదేవిధంగా హాస్పిటల్స్ కు వెళ్లి పింఛన్ అందించిన మరికొందరు అధికారుల పనితీరును పలువురు అభినందిస్తున్నారు. వివరాలలోనికి వెళితే మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన నల్లగట్ల సుధాకరరావు అనే పెన్షన్ దారునికి ఆరోగ్య పరిస్థితి సరిగాలేక చెన్నై విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. బాధితుడి ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో నాయుడుపాలెం పంచాయతీ కార్యదర్శి జగన్ చెన్నై వెళ్లి బాధిత లబ్ధిదారునికి పెన్షన్ నగదు పంపిణీ చేశారు. అదేవిధంగా గుడ్లూరు మండలానికి చెందిన పలువురు అధికారులు వివిధ హాస్పిటల్స్ లో ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా చికిత్స పొందుతున్న పించనుదారులకు నగదును అందజేశారు. గుండ్లపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్, రాజేష్, కందుకూరు ఏరియా హాస్పిటల్ కు వెళ్లి బాధితునికి పింఛన్ అందించగా, బసిరెడ్డిపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్, రాజీవ్, కావలి ఏరియా హాస్పిటల్ కు, పురేటిపల్లి వెటర్నరీ అసిస్టెంట్, యశ్వంత్, నెల్లూరు నారాయణ హాస్పిటల్ కు వెళ్లి పింఛను నగదు అందజేశారు. పింఛన్లు అందుకున్న కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ దారులకు నగదు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని 99శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినదని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ లో పాల్గొన్న ఉద్యోగులకు, సహకరించిన స్థానిక నాయకులకు మరియు పెన్షన్ దారులతో పాటు ఈ కార్యక్రమంలో సహకరించిన అందరికీ ఎంపీడీఓ మరియు మండల టీమ్ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మానవత్వాన్ని చాటుకున్న మొదటి సచివాలయం అడ్మిన్ రాంబాబు



**కందుకూరు పెన్ పవర్, జూలై 02**

పట్టణంలోని జనార్ధన్ కాలనీలో మొదటి సచివాలయం అడ్మిన్ రాంబాబు మానవత్వాన్ని చాటుకున్నాడు. ఎంతో భారీ ఎత్తున ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ అతని క్లస్టర్ లోని ఒక మహిళ క్యాన్సర్ తో బాధపడుతూ గుంటూరులోని ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నా ఆమెకి అడ్మిన్ రాంబాబు అతని సొంత ఖర్చులతో హాస్పిటల్ కి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ. 7,000 ఆమెకి అందించారు. ఆమె పింఛన్ అందుకున్న వెంటనే సంతోషాన్ని వ్యక్తం చేసింది. అడ్మిన్ రాంబాబుకి ఇంత దూరం వచ్చి పింఛన్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## కొమరోలు మండలంలో 99% సామాజిక పెన్షన్లు పంపిణీ

**మొత్తం సామాజిక పెన్షన్ దారులు 5695 మంది -సోమ మంగళవారాలలో పెన్షన్లు అందుకున్న వారు 5645 మంది**

**మృతి చెందిన వారు 40 మంది ఉండగా ,ఇంకా పెన్షన్ అందుకో వలసిన వారు కేవలం పది మంది మాత్రమే**

**గ్రామ సచివాలయ ఉద్యోగులకు అభినందనలు -ఎంపీడీవో నరసింహారావు**





**కొమరోలు పెన్ పవర్ జూలై 2**

కొమరోలు మండలంలో సామాజిక పెన్షన్లను పంపిణీ లో 99 శాతం లక్ష్యాన్ని సాధించామని కొమరోలు ఎంపీడీవో కే నరసింహారావు తెలిపారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం జూలై మాసంలో సామాజిక పెన్షన్లను గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా ద్వారా పంపిణీ చేయుటకు నిర్ణయించిందని ఆయన చెప్పారు. ఆ మేరకు ఈ నెల 1వ తేదీ సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. కొమరోలు మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో 5,695 మంది సామాజిక పెన్షన్ల లబ్ధిదారులు ఉండగా, వారిలో సోమవారం 95. 9 8 శాతం పెన్షన్లను గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి రబ్బిదారులకు పంపిణీ చేశారన్నారు. ఇక మిగిలినవారికి మంగళవారం సామాజిక పెన్షన్లు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకున్నామని, ఆ మేరకు గ్రామ సచివాలయాల ఉద్యోగులు మంగళవారం కూడా ఇంటింటికి వెళ్లి సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారన్నారు. దీనితో కొమరోలు మండలంలో గల మొత్తం 6595 మంది లబ్ధిదారుల గాను మంగళవారం నాటికి 5645 మందికి సామాజిక పెన్షన్లు పంపిణీ చేసి 99 శాతం లక్ష్యాన్ని సాధించామని ఆయన చెప్పారు. ఇంకా 50 మందికి పెన్షన్ పంపిణీ చేయవలసి ఉండగా వారిలో 40 మంది మృతి చెంది ఉన్నారని ఇక కేవలం పది మందికి మాత్రమే పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉన్నదని ఎంపీడీవో తెలిపారు. మిగిలిన పదిమంది కూడా ఇతర రాష్ట్రాలలోనూ ఆస్పత్రులలోనూ ఉండి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు .ప్రభుత్వ ఆశయం మేరకు గ్రామ సచివాలయాల ఉద్యోగులు సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం వరకు పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు 99 శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల ఎంపీడీవో గ్రామ సచివాలయ ఉద్యోగులను, పర్యవేక్షకులను అభినందించారు.

## కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**పామూరు సిఐ రామ్ నాయక్, ఎస్ఐ సైదు బాబు**







**పెన్ పవర్ పామూరు జులై 2**

పామూరు పట్టణంలోని అక్షర జూనియర్ కళాశాల నందు మంగళవారం పామూరు సిఐ రామ్ నాయక్, ఎస్సై సైదు బాబు జూలై 1 నుంచి కేంద్ర ప్రభుత్వం నూతనంగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొత్త చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించి చెప్పారు. ఎటువంటి నేరాలు చేస్తే నేరాలు చేసిన వారికి ఎటువంటి శిక్షలు పడతాయో విద్యార్థులకు సిఐ రామ్ నాయక్ వివరించి చెప్పారు. విద్యార్థులు చక్కటి నడవడిక కలిగి ఉండాలని బాగా చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు కదిరి రంగారావు, ఉపాధ్యాయులు ఉపాధ్యాను లుపాల్గొన్నారు.

## 4న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 2**

ఈ నెల 4వ తేదీన జరిగే కేజీ టు పీజీ వరకు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం స్థానిక దర్శి చెంచయ్య భవనంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట సుబ్బారావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అన్ని ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్, జి.సురేష్ , తాహిద్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విభిన్న ప్రతిభావంతులు

**కావలి పెన్ పవర్ జులై 2**

కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో లో విభిన్న ప్రతిభావంతుల నాయకుడు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని వికలాంగులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6000 పెంచిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

